క్లుప్తంగా

మైక్‌సెట్, డ్రమ్స్ అందజేత



కేటీదొడ్డి: మండలంలోని ఎర్సందొడ్డి పాఠశాలకు సర్పంచు గోపాల్‌యాదవ్ బుధవారం పాఠశాలకు మైక్‌సెట్, డ్రమ్స్ వితరణ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మెహబూబ్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మన్, ఎస్‌ఎంసీ చైర్మన్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు చిన్నారులకు అక్షరాభ్యాసం

ఉండవెల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం స్వామి వారికి పుష్పాలంకరణ చేశారు. గురువారం వసంత పంచమి సందర్భంగా ఆలయంలో సరస్వతి అమ్మ వారికి ప్రత్యేక పూజలతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త దామోదర్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

పదోన్నతులు కల్పించాలి



ఉండవెల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ ఆధ్వర్యంలో పండిట్‌లకు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలని బుధవారం ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ శివ ప్రసాద్, రాజగోపాల్ రెడ్డి, భరత్ కుమార్, స్వప్న, ప్రసన్న, పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదువుకోవాలి



మల్దకల్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎస్‌ఐ శేఖర్ కోరారు. బుధవారం మండలంలోని మద్దెలబండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో మొత్తం 250 మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులు, బెల్టులను ఎస్‌ఐ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు జయమ్మ, వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, ఉపాధ్యాయులు తిమ్మప్ప, శైలజ, సంగీత, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుకు ముందుకు రావాలి

ఎర్రవల్లిచౌరస్తా: ఆయిల్ ఫాం సాగు చేసేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మండల ఉద్యానశాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని చాగాపురం రైతు వేదికలో రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు, ఆదాయం, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై ఆయన అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగుకు తక్కువ పెట్టుబడి అధిక ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు ప్రతి నెల స్థిరమైన ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓ భరత్, రైతులు, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

మానవపాడు: మండలంలోని చెన్నిపాడు, మానవపాడు, జల్లాపురం, కస్తూర్బా పాఠశాల, వివిధ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు వేడుకలకు ముస్తాబు చేశారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాసులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభం



గట్టు: మండల కేంద్రంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయాన్ని బుధవారం చైర్మన్ రంజిత్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను బాధ్యతాయుతంగా పని చేస్తూ, వాటిని పరిష్కరించుకునేందుకు ఓ వేదికగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బుచ్చిబాబు, లవన్న, రంగస్వామి, బలరాం, దయాకర్, నరేష్, విష్ణు,ప్రేమ్‌రాజ్, తిమ్మప్ప, గోవిందు, మునేప్ప, పరుశరాముడు, జగదీష్, అంజీ భీమన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



శాంతినగర్‌లో మానవహారంగా..



రాజోళిలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్..



కేటీదొడ్డిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ



ఉండవెల్లిలో హాజరైన అధికారులు, విద్యార్థులు



అలంపూర్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈఓ అశోక్ కుమార్

జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. వడ్డేపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో తహసీల్దార్ జయరాములు ప్రతిజ్ఞ చేయించారు. రాజోళి మండల కేంద్రంలో తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. కేటీదొడ్డి మండల పరిషత్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సుందర్ రాజు, మల్దకల్‌లో బస్టాండ్ చౌరస్తాలో స్థానికులతో తహసీల్దార్ హరికృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. అలంపూర్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి రెవెన్యూ, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, బీఎల్‌ఓలు, ప్రజా సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ చౌక్‌లో ఎంఈఓ అశోక్ కుమార్ ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఉండవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట హక్కు ప్రాధాన్యంపై నినాదాలు చేశారు. తహసీల్దార్ వీరభద్రప్ప ప్రతిజ్ఞ చేయించారు. గట్టు మండల కేంద్రంలో సంత బజారు నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి ప్రమాణం చేశారు. మానవపాడులో మహాత్మాగాంధీ చౌరస్తాలో ఎంపీడీఓ రమణరావు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. గద్వాల మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఏర్పాటు చేసిన జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలకు చైర్మన్ బీఎస్ కేశవ్ హాజరయ్యారు. ఇటిక్యాల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యం సిబ్బంది, ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.

–సాక్షి, నెట్‌వర్క్



మల్దకల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



మానవపాడులో ..



గద్వాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది



ఇటిక్యాలలో ప్రతిజ్ఞ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది



గట్టు ర్యాలీలో పాల్గొన్న తహసీల్దార్, సర్పంచులు

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ఎర్రవల్లిచౌరస్తా: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని వల్లూరులో రూ. 15 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, చెన్నకేశవస్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణం పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెల ప్రగతి కోసం పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్‌యార్డులు, వైకుంఠధామాలు, నర్సరీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామానికి బీటీ, సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేశ్వరెడ్డి, సర్పంచ్ ఏసన్న, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, గుమ్మా గోవర్ధన్, తిరుపతిరెడ్డి, శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

బీటీ రోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ విజయ్‌కుమార్

గట్టు: మండలంలోని చిన్నోనిపల్లె పునరావాస కేంద్రం నుంచి మిట్టదొడ్డి వరకు కొనసాగుతున్న బీటీ రహదారి పనులను బుధవారం ఎంపీపీ విజయ్ కుమార్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. కొత్తగా బీటీ రోడ్డు నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగు పడి, గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మిట్టదొడ్డి సర్పంచు నర్సింహులు, ముచ్చోనిపల్లె సర్పంచు చిన్నగోవిందు, నాయకులు సుభాన్, గూరన్న, నర్సింహులు, సుదర్శన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదలపై పన్నుల భారం తగదు

అయిజ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై వివిధ రకాల పన్నులను వేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీ చార్జీలతో విద్యుత్ వినియోగదారులపై మరింత భారం మోపడంపై మండిపడ్డారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని చెప్పి కనీసం ఆరు గంటలపాటు నిరంతరంగా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన బద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో అలంపూర్ అసెంబ్లీ కన్వీనర్ మెడికల్ తిరుమలరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమ్‌సేన్‌రావు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

అలంపూర్ రూరల్: అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేయాలని బుధవారం అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కవితకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న కోర్టుతో పాటు అదనపు జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేస్తే కేసులు సత్వరమే పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, న్యాయవాదులు నాగరాజ్, తిమ్మారెడ్డి, లక్ష్మణ్ ప్రసాద్, రాజేశ్వరి, శ్రీనివాసులు, మధు, ఆంజనేయులు, కిషన్‌రావు, వెంకటేష్, మధుసూధన్ తదితరులు ఉన్నారు.

దండోరా మహాధర్నాను విజయవంతం చేద్దాం

అలంపూర్: టీఎస్ ఎమ్మార్పీఎస్ దండోరా మహాధర్నాను విజయవంతం చేద్దామని ఆ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బల్గెర ఉసేన్ మాదిగ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 3వ తేదీన కలెక్టరేట్‌ల ముందు ధర్నా, 14న దండోరా మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28వ తేదిన అలంపూర్ చౌరస్తాలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించే సమావేశానికి జాతీయ అధ్యక్షుడు పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు మాదిగ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, ఎంఎస్‌ఎఫ్ నాయకులు మోహన్, చిన్న తదితరులు ఉన్నారు.

స్వామిజీలకు ఘన స్వాగతం



ఉండవెల్లి: మండలంలోని పుల్లూరులో జైన మతస్తుల స్వామిజీలకు భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని మహవీర్ ఆలయంలో విగ్రహాలకు వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుల్లూరు గ్రామం నుంచి జైనులు కలశాలతో ఆలయానికి ఊరేగింపుగా వచ్చారు. స్వామి భగవాన్ ఆచార్య చంద్ర సుర్జి ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ అంబికా జైన్, ప్రముఖులు ఆలయాన్ని సందర్శించారు.

విద్యార్థుల ప్రతిభ



మెమెంటో అందజేస్తున్న కలెక్టర్ క్రాంతి

మల్దకల్: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గద్వాల పట్టణంలోని బాలభవన్‌లో నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో మండలంలోని అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జయశాలీ, నందినిలు ప్రతిభను చాటారు. వీరికి కలెక్టర్ వల్లూరు క్రాంతి బహుమతులు అందజేశారు. వ్యాస రచన పోటీల్లో జయశాల ప్రథమస్థానంలో, ఉపన్యాస పోటీల్లో నందిని ద్వితీయ స్థానంలో నిలిచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జానకమ్మ, ఉపాధ్యాయులు అనిత, సుమలత, శోభారాణి, నాగరాణి, అరుణ, ప్రియాంక, ఈరన్న, ప్రసన్నకుమార్‌లు అభినందించారు.

గోవిందా.. గోవింద

అయిజ: మండలంలోని ఉత్తనూరులో వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఆలయంలో వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రీవారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా కన్నుల పండువగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని తొత్తినోనిదొడ్డిలో గుండ్ల భీమరాయుడి జాతర ఉత్సవాలను ప్రారంభమయ్యాయి. స్వామివారి పల్లకీసేవ, ప్రభోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి.



ఉత్తనూరులో శ్రీవారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

గణతంత్ర వేడుకలకు ముస్తాబు



రాజోళిలోని సుమేధా పాఠశాలలో జెండాలు కడుతున్న సిబ్బంది

రాజోళి: గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలు, పాఠశాలలు ముస్తాబు అయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం భవనాలకు మూడు రంగుల కాగితాలను అతికించి, తోరణాలను కట్టి, జెండాలను మువ్వన్నెల రంగులతో అలంకరించి అంతా సిద్ధం చేశారు.

శాంతినగర్: 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ముస్తాబయ్యాయి. గురువారం ఉదయం నిర్వహించే జాతీయ పతాకావిష్కరణ వేడుకలకు రంగురంగుల కాగితాలతో తోరణాలు కట్టారు.



వడ్డేపల్లి మండలం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

సమాన వాటా దక్కే వరకు పోరాటం



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

గద్వాల అర్బన్: కృష్ణా, తుంగభద్ర నది పరివాహక ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు అలూరు ప్రకాష్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ల లాభాల కోసం, కమీషన్ల కోసం ప్రాజెక్టులను నిర్మించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. కృష్ణానది జలాల్లో రాష్ట్రానికి సమాన వాటా దక్కే వరకు తమ పోరాటం ఆగదన్నారు. కృష్ణా జలాల్లో రాష్ట్ర వాటా విభజన హామీల సాధన కోసం ఈనెల 30, 31వ తేదీల్లో జంతర్ మంతర్ వద్ద దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతకు ముందు దీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

అయిజ: ప్రభుత్వం బీసీలకు 52 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని కొత్త బస్టాండ్‌లో ఒకరోజు నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 70 మంది బీసీలను ఎమ్మెల్యేలను చేసేందుకు బీఎస్పీ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జోనల్ మహిళా విభాగం కన్వీనర్ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్, గద్వాల నియోజకవర్గం ఇన్‌చార్జ్ సీసాల వెంకటరెడ్డి, గద్వాల టౌన్ ప్రెసిడెంట్ మండ్ల రవి, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి రవిచందర్, జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, వడ్డెపల్లి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, రాజోళి మండల అధ్యక్షుడు సుందర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



నిరసన దీక్ష చేస్తున్న బీఎస్పీ నాయకులు

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం



అయిజలో కంటి వెలుగు శిబిరం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న



గద్వాలలోని వీరాపురంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

గద్వాల అర్బన్: అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వీరాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. 100 రోజుల పాటు కంటి వెలుగు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. జెడ్పీ వైస్ చైర్ పర్సన్ సరోజమ్మ, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, పాల్గొన్నారు.

ధరూరు: మండలంలోని మార్లబీడులో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామన్‌గౌడ్, ఎంపీపీ నజీమున్నీసా బేగం, జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, సర్పంచు సుజాత, నాయకులు ఆనంద్, రాఘవేంద్రారెడ్డి, నర్సింహులు, హనుమంతురెడ్డి, పురుషోత్తంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అయిజ: పట్టణంలోని 2వ వార్డులో బస్తీ దవాఖాన భవనంలో కంటి వెలుగు మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధారాణి, మహబూబ్‌బాషా, ఏఈ గోపాల్, భారతి పాల్గొన్నారు.

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పైపాడు, మండలంలోని తనగలలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగింది. పైపాడులో 414 మంది, తనగలలో 1054 మంది పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ వడ్డేపల్లి పీహెచ్‌సీ సీహెచ్‌ఓ షబ్బీర్ హుస్సేన్, తనగలలో డాక్టర్ భారతి, లుదియా, లక్ష్మీనారాయణ, అరుణ, శ్రీలక్ష్మి, పైపాడులో డాక్టర్ నరేంద్ర, షబ్బీర్‌హుస్సేన్, ఉమ, రెచల్, సుజాత, చంద్రమోహన్‌లు పాల్గొన్నారు.

మానవపాడు: మండల కేంద్రంలో నిర్వహించిన కంటివెలుగులో 153 మందికి కంటి పరీక్షలు, 62మంది కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రిజ్వాన తాన్విర్, డాక్టర్ వీనాశ్రీ, ఏపీహెచ్‌ఓ సత్యానారాయణ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గట్టు: మండల కేంద్రంతో పాటు తుమ్మలపల్లి గ్రామాల్లో కంటి వెలుగు నిర్వహించారు. బుధవారం ఆయా గ్రామాల్లో 302 మందికి కంటి పరీక్షలను నిర్వహించారు. 45 మందికి రీడింగ్ అద్దాలు, 34 మందికి గ్లాసులకు రెఫర్ చేసినట్లు వైద్యాధికారి రవికుమార్ తెలిపారు.

అలంపూర్ రూరల్: మండల కేంద్రంలో నిర్వహించిన కంటివెలుగులో మొత్తం 153 మంది, క్యాతూర్ పీహెచ్‌సీలో మొత్తం 154 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు.

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నెలో మొత్తం 151 మందికి పరీక్షలు చేయించుకునట్లు ఎంపీడీఓ మహ్మద్ ఆజార్ మోహిద్దీన్, డాక్టర్ అశ్విని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సయ్యద్‌ఖాన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

